### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:31

# ఆయన స్వరమును వినుడి

## (HEAR HIS VOICE)

"నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును. నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు. వాటిని నాకిచ్చిన తండ్రి అందరికంటే గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలో నుండి యెవడును వాటిని అపహరింపలేదు" (యోహాను 10:27-29),

మన ఇంటికి ప్రయాణించుచుండగా మనము దీనిని జ్ఞాపకము చేసికొందాము. మీ హృదయములలో నుండి ఎన్నడును ఈ వర్తమానమును చనిపోనియ్యవద్దు. మీరు ఏమి చేసినను, దానిని మాత్రము చెయ్యవద్దు. దివా రాత్రము దానిని మీరు ధ్యానము చెయ్యండి. మరియు ఆయన ఇప్పుడు సాక్ష్యమును లేపవలెనని దివారాత్రము దేవునికి ప్రార్ధన చేయ్యండి. మేము సిద్ధమైనాము, కారణము వెంటనే ఇక సమయము ఎంతమాత్రము వుండదు. మేము వచ్చుచున్నాము.

"బ్రెన్హాం సోదరుడా, అది ఎప్పుడు జరుగును?" నాకు తెలియదు. ఈరోజు కావచ్చు. అది రేపు కావచ్చు. అది ఈ రోజు కానియెడల, దాని కొరకు నేను రేపు ఎదురుచూస్తాను.. మరియు అది ఈ సంవత్సరము కావచ్చు, వచ్చే సంవత్సరము కావచ్చు. పది సంవత్సరములు కావచ్చు. బహుశ 30 సం॥లు కావచ్చు, అది ఎప్పుడు జరుగుతుందో నాకు తెలియదు, కాని ఇప్పటినుండి నేను చెపుతాను. ప్రతి నిమిషము మీరు సిద్ధముగా యుండండి.

ఏదో సామాన్యమైన దానిని కేవలము మీరు తీసుకోవద్దు. అది మీరు చేయవద్దు. దేవునితో మాట్లాడువరకు దివారాత్రము విశ్రమించవద్దు. దురభిమానము నుండి దూరముగా వుండండి. ఉద్రేకములోనికి దిగవద్దు. దానిని చేయవద్దు. అదే ఎంతో తీవ్ర వాధమైన దానిని తెచ్చి, ప్రజలు దాని గూర్చి బయపడునట్లు చేస్తుంది, దానికి కారణము దురభిమానమైన తీవ్రవాదము. ఎంత మాత్రము, దానిని మీరు అంగీకరించవద్దు. మీరు దేవునితో మాట్లాడువరకు అక్కడే నిలచియుండండి. ఎంతైనా అది నీ ఆత్మయైయున్నది, అదిగో అక్కడ నిత్యత్వములో జీవించబోవుచున్నది నీనే. మీరు నిశ్చయము చేసుకోండి, ఏదో చేతులు కలుపవద్దు, మరియు ఏదో ఒక ఆచారమును చెప్పవద్దు, లేక దేనినో విశ్వాసము ద్వారా అంగీకరించవద్దు. దానిని మీరు చేయవద్దు. మీరు దేవునితో మాట్లాడండి తిరిగి దేవుడు మీతో మాట్లాడనీయండి మరియు మీకు ఏమి జరుగుతుందో గమనించండి.

మీ కోర్కెలను మరియు ఏమి జరుగుతుందో గమనించండి. అప్పుడు మీరు దేవునితో గమనించండి మాట్లాడియున్నారో లేదో మీరే తెలుస్తుంది.

మరియు మీరు నిశ్చయముగా యుంటారు. మీరు కేవలము చదివినట్లైతే, మీరు దేవుని వాక్యము పట్ల నిశ్చయముగా యుండలేరు.

అది వర్షము కురువబోవుచున్నంత నిశ్చయముగా నోవహు నిశ్చయతను కలిగియుండెను. దానిపట్ల అతడు నిశ్చయతను కలిగియుండెను. దేవుడు చెప్పినపుడు, అది స్పష్టము కాని శబ్ధముగా యుండదు, “నోవహు, నీ యింటి వారి రక్షణ కొరకు ఒక ఓడను నిర్మించుకొనుము”, (ఆది 6:8–22), అది స్పష్టము కాని ధ్వని కాదు. కొందరికైతే అది అస్పష్టముగా యుండెను. ఎవరో ఒక అడవిమనిషి, ఒక వ్యవసాయదారుడు, ఒక పనికిరాని ఆలోచన బుర్రలో కలిగి, అతడు ఒక ఓడను కట్టబోవుచున్నాదనిరి అప్పటి వరకు ఆకాశమునుండి మంచుచుక్కతో సహా ఎన్నడూ వర్షము కురవలేదు.

“వర్షము వచ్చుచున్నదని దేవుని స్వరము చెప్పినట్లైతే, దేవుడు దానిని పైన యుంచి క్రిందికి పడునట్లుగా చేయగలదు”, అది వరించబోవుచున్నది ఆయన నిశ్చయతను కలిగియుండెను, కారణము దేవుని వాక్యము ఆ రీతిగా చెప్పెను, మరియు అదినిశ్చయమైయున్నది  మరియు అది నిశ్చయమైయున్నదని ఆయన ఎరిగియున్నాడు.

దేవుని పక్షిరాజులను గూర్చి ప్రవక్త మాట్లాడెను:

ప్రతియుగములో దేవుడు ఆయుగము కొరకు తన సంఘమును నిర్ధారించి యుండెను. వారు ధర్మశాస్త్రములను మరియు వారుకోరుకొన్న దేనిని కలిగియున్నప్పటికి, అఘడియ వచ్చినపుడు, దేవుని పరిశుద్ధాత్మ, ఆదిలోనే బయటకు తలంచిన దానిని ఆయుగము కొరకు మాట్లాడును. ఆ ఆత్మ ఆ గ్రుడ్డును వెదకును, మరియు అతడు ఆ వర్తమానము విన్నప్పుడు, అతనిని ఏ సంఘశాఖ ఆపలేదు. అది దాని ఎత్తులకు లేస్తుంది. అది తప్పక అలావుండాలి.

అది ఒక భిన్నమైన పక్షి. అది ఒక వింతైన జీవి. అతడు పక్షిరాజుయైయున్నాడు, మరియు అతదు ఆ అరుపును వినును. “నా గొఱ్ఱెలు నా స్వరము వినను”. ఎవరో చెప్పినట్లుగా, “గొట్టెల–దొడ్డె”. “ నా గొట్టెలు నా స్వరమును వినును, అవి అన్యుని యెంత మాత్రమును వెంబడింపవు”. (యోహాను 10:1–6).

సంఘము ఎంత నమ్మకముగా యున్నప్పటికీ లెక్కకాదు, ఆ సంఘమునకు ఎంత పెద్దపేరున్నప్పటికి లెక్కకాదు, “నా గొఱ్ఱెలు నా స్వరము విన్నప్పుడు, (అది వాక్యమైయున్నది) అవి అన్యుని యెంతమాత్రము వెంబడింపవు”. అవి తిన్నగా ఆ వాక్యమునొద్దకు వెళు ్ళను, అవి దానిని చేయగలవు. అది ఒక అయస్కాంతమువలెయున్నది.

మరియు తరువాత, ఏదైనా నీకు అర్థముకాని ప్రశ్నలున్నప్పుడు, మీ పుస్తకములను తెమ్మని నేను కోరుచున్నాను, మరియు టేపు రికార్డులను కలిగిన వారు మీ టేపులను తెచ్చుకొనండి, మరియు వాటిని మీ గృహములలో వేయండి, తెరువబడిన హృదయముతో కూర్చొనండి. కేవలము దానిని అక్కడయుంచి చెప్పండి, "ప్రభువా, ఇప్పుడు నేను కేవలము విశ్రాంతిగా యున్నాను నేను ఇప్పుడు వినబోవుచున్నాను". మరియు నీవు దేనికైనా పట్టుకొన్నప్పుడు, రికార్డరును ఆపి, లేఖనమును తీయండి. బైబిలు చెప్పినది, యేసు అన్నాడు, "అనే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి". (యోహాను 5:39), చూశారా? అది సరియో కాదో తిన్నగా మనము లేఖనము గుండా చూద్దాము.

ఆయన స్వరము ఏమైయున్నది. ప్రతి మనిషి యొక్క స్వరము అతని మాటయైయున్నది, అది అంతే, అది బైబిలు. ఒక్క మాట దానికి కలుపుటకు లేక ఒక్క మాట దానినుండి తీసివేయుటకు వీలులేదు. ఒక అన్యుని, ఒక సంఘుశాఖను అవి వెంబడించవు.

సోదరుడా, సోదరీ, గందరగోళములో నుండి మనము బయటకు పిలువబడుచున్న ఘడియ మరియు సమయము ఇదియే. సాయంకాలపు వెలుగులు ఇచ్చుటయున్నవి (జెకర్యా 14:6-7). వెలుగుండగానే వెలుగులో మీరు నడవండి (యోహాను 12:35-36). గమనించండి. వాక్యము ప్రత్యక్షపర్చబడుటను విశ్వాసులు చూసి దానిని నమ్మియున్నారు. యేసు అన్నాడు, "నాగొఱ్ఱెలు నా స్వరమును ఎరుగును, అదే వాక్యము, ఆయుగము యొక్క నాగురుతులు. ఒక అబద్ధికుని వారు వెంబడించరు.

వారములో ప్రతిరోజు మరియు ప్రతి రాత్రి, లోకసంభంధమైన కార్యముల నుండి నిన్ను నీవు వేరుపర్చుకొని, దేవునివలె నీవు జీవించాలని పరిశుద్ధాత్మ కోరుచున్నాడు. కాని సంఘమునకు అది ఇష్టము లేదు. వారు వారు వినగోరిన రీతిలో ఎవరో బైబిలును తరుమా చేయువారిని వారు కోరుకొంటారు. బైబిలు ద్వారా పరిశుద్ధాత్మ యొక్క స్వరము మాట్లాడుటను వారు వినరు.

గమనించండి, పెద్ద శబ్ధములు, ఏమాత్రము ప్రవక్తను ఆకర్షించలేదు (ఏలీయాను). ప్రవక్త ఆ పెద్ద శబ్ధములను గూర్చి పట్టించుకోలేదు. కాని అతడు ఆ మెల్లని నిమ్మళమైన స్వరమును విన్నపుడు, అది వాక్యమైయున్నదని అతడు గుర్తించెను అతడు తన ముఖమునకు ముసుకు వేసుకొని బయటకు నడిచెను (1 రాజులు 19:9-18).

అప్పుడు ఒక దినమున యేసుక్రీస్తు చెప్పాడు, "మీరు మనుష్య కుమారుని శరీరముతిని, ఆయన రక్తము త్రాగితేనేగాని మీరు జీవముగలవారు కారు (యోహాను 6:53-59). ఆయన దానిని వివరించలేదు.

ఆదినమున జీవమునకు నిర్ణయించబడిన ఆపొస్తలున్నారు, ఆయనకు అది తెలుసు, ఆయనన్నాడు, "తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు (యోహాను

6:37,44). ఆయన చేయవలసినది కేవలము ఆయన స్వరమును తెలియపరుచుటయే వారు దానిని ఎరుగుదురు. కారణము నాగొఱ్ఱెలు నా స్వరమును వినును". మాటను వ్యక్తపర్చుటయే ఒక స్వరమైయున్నది. ఎలాగైనా వారు దానిని నమ్ముతారు. వారు దేనినీ శాస్త్రీయముగా ఋజువు చేయవలసిన పనిలేదు, లేక సద్దుకయ్యను కాని లేక ఒక పరిసయ్యున్ కాని వారు అడగవలసినపని లేదు, లేక దాని గూర్చి వారు ఏమియు చేయవలసిన పనిలేదు. "నేను చెప్పియున్నాను దానిని వారు నమ్ముతారు. కారణము నా గొఱ్ఱెలు నా స్వరము వినును". ఇది (బైబిలు) వాక్య రూపములో యున్న దేవుని స్వరమైయున్నది. కారణము ఇది యేసుక్రీస్తు యొక్క పూర్తి ప్రత్యక్షతయైయున్నది పాత నిభంధన మరియు క్రొత్త నిభంధన కలిపి, ఆమెన్. అక్కడే నీవున్నావు.

"నాగొఱ్ఱెలు నా స్వరమును వినును". వారికి వాక్యము తెలియును. ఆయన స్వరము ఏది? అది ఇక్కడ యున్నది. ఈ ఆచారములను వారు వెంబడించారు, కాని వారు నాస్వరమును వింటారు దానిని వారు వెంబడిస్తారు.

యేసు చెప్పాడు. మనము చేయవలసినదంతా గొఱ్ఱె కేకను వేయుటయే. మేకలకు అది తెలియదు. గమనించండి. కాని గొఱ్ఱె కేకను మీరు చూడండి... " నాగొఱ్ఱెలు నా స్వరమును వినును". ఎందుచేత? స్వరమనగా ఏమిటి? స్వరమనగా ఏమిటో నేను మీకు చెపుతాను. స్వరము ఒక ఆత్మ సంభంధమైన సూచనయైయున్నది. సుఖాన స్వరము

ఆయన మోషేతో అన్నాడు, "మొదటి సూచన యొక్క స్వరమును వారు వినని యెడల, రెండవ సూచన యొక్క స్వరమును వారు వింటారు (నిర్గ 4:1-9). నా గొఱ్ఱెలు నా స్వరమును వినును.

చివరి దినములలో ఈ కార్యములు తప్పక నెరవేరుచున్నప్పుడు, దేవుని గొఱ్ఱెలు దానిని గుర్తిస్తాయి. చూడండి, చూడండి?. దానిని వారు గుర్తిస్తారు. "నాగొఱ్ఱెలు నన్ను యెరుగును అన్యుని అవి వెంబడించవు". అన్యులను అవి వెంబడించవు. అది ఆ దినమునకు సత్యమని ఋజువు చేయబడిన సూచనయైయున్నది, మరియు వారు దానిని చూస్తారు.

ఇప్పుడు యోహాను 5:24లో యేసు అన్నాడు. ఈ రీతిగా మాట్లాడుచున్నాడు. "నా మాటవిని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". అది ఎంత సామాన్యముగాయున్నదో కొంచెము ఆలోచించండి. "నమ్మినవాడు.." ఇప్పుడు, దానిని సరైన రీతిలో చెప్పాలంటే, "గ్రహించువాడు..."

హెబ్రీ 12వ అధ్యా? 24వ వచనములో మనము ఇంకా చూస్తాము, అది క్రొత్త నిభంధన, రక్తము శ్రేష్ఠమైన సంగతులను మాట్లాడుతుంది. రక్తము మాట్లాడుచున్నది. అప్పుడు రక్తమునకు ఒక స్వరమున్నది. మరియు రక్తముయొక్క స్వరము ఆయన వాక్యమైయున్నది.

హాల్లెలూయ. అది తప్పో లేక ఒప్పో అదియే చెపుతుంది, వాక్యము రక్తము యొక్క స్వర్ణముతో గుర్తించబడుతుంది. రక్తము యొక్క స్వరము జీవమునిచ్చు పరిశుద్ధాత్మయే. అది జీవమైయున్నది, అది వాక్యమునకు జీవమును తెస్తుంది, మరియు దానిని బ్రతికిస్తుంది. ఆమెన్, ఆమెన్. ఆమెన్.

నిశ్చయముగా, రక్తము మాట్లాడుతుంది: శ్రేష్ఠమైన సంగతిని మాట్లాడుతుంది. పాత నిభంధనలో, దోషారోపణను గూర్చి రక్తము మాట్లాడినది. క్రొత్త నిభంధనలో అది విమోచనను గూర్చి మాట్లాడుతుంది. పాత నిభంధనలో అది మరణమును గూర్చి

దు:ఖమును గూర్చి మాట్లాడినది. క్రొత్త నిబంధనలో అది పునరుద్ధానమును గూర్చి జీవమును గూర్చి మాట్లాడినది. అది స్వస్థతను గూర్చి మాట్లాడినది. అది సంతోషమును గూర్చి మాట్లాడినది. అది శక్తిని గూర్చి మాట్లాడినది. అది జీవమును గూర్చి మాట్లాడినది. అది పరలోకమును గూర్చి మాట్లాడినది. అదే రక్తము భూమి మీద చిందించబడినది, అది తనను చంపిన తన సహోదరుని గూర్చి మాట్లాడినది (ఆది 4:8-13). యేసుక్రీస్తు రక్తము మన పాపములన్నిటిని కప్పుతుంది, మరియు సమాధానమును, పునరుద్ధానమును, శక్తిని, జీవమును, స్వస్థతను మాట్లాడుతుంది. రక్తము చిందించేబడిన ఆ విమోచనా దీవెనలన్నిటి కొరకు, అది మన గూర్చి మాట్లాడుతుంది. నిశ్చయముగా, రక్తము మాట్లాడును. "ఓ, మై. ఇప్పుడు, నీవు రక్షించబడే ఒకే ఒక మార్గమున్నది. అది విశ్వాసము, విశ్వాసము ద్వారానే మీరు రక్షించబడిరి, మరియు అది కృపద్వారా (ఎఫెసీ 2:8). దేవుని కృప నీతో విశ్వం గా మాట్లాడినది, నిన్ను వేధిక యొద్దకు తెచ్చినది. నీవు దేవుని దీవెలను వెదకుచున్నావు. నీవు ఆయన వాక్యమును వెదకుచున్నావు. నీవు పరిశుద్ధాత్మను వెదకుచున్నావు. నీవు దేవుని మన్ననలను వెదకుచున్నావు. నీవు నిజముగా, నీ హృదయమంతటితో వెదుకుతున్నట్లైతే దానిని అప్పగించుము. ఇప్పుడు పై విధమైన ఉద్రేకము కొరకు ఎదురు చూడవద్దు, సత్యము కొరకు ఎదురుచూడుము. విశ్వాసము ద్వారా మీ హృదయము నుండి సత్యమును వెదకము, ప్రభువా, నీ వాక్యము దేనిని చేయమని నన్ను ఆజ్ఞాపించినను, దానిని చేయుటకు నేను ఇష్టపడుచున్నాను. రాయబడి నాలో యున్నదానంతటితో నన్ను నేను నీకు అర్పించుకోనుచున్నాను.

ప్రభువా, ఇప్పుడు వ్రాయబడిన వాక్యము ద్వారా ఈ రాత్రి తిరిగి మాతో మాట్లాడుము. మా హృదయములకు ఏదైనా దయచేయుము. మా ప్రయాణమును నియంత్రించుము. ప్రభువా, మాకు నూతన సాహసమునిమ్ము,

ఇప్పుడు ఏదో ఒక వింతైన దానిని చేయుటకు నేను ఆత్మద్వారా నడిపించ బడియున్నాను. ఏదో కొంత వింతైన దానిని నేను చేయవలసినదిగా దేవుడు కోరుచున్నట్లు నేను భావించుచున్నాను. ఇప్పుడు మనము ప్రార్ధనలో యుండగా, ఇప్పుడు నా మాట వినండి. నేను ఇప్పుడే బిల్లీకి చెప్పుట ప్రారంభించాను, "ఈ దారిగుండా వచ్చి కొన్ని ప్రార్ధనా కార్డులను వారికిమ్ము".

కాని పరిశుద్ధాత్మ, "దానిని చేయవద్దని" ఆయన అన్నారు. ఆకారణము చేతనే "ఓ. మృధువైన రక్షకుడా, నన్ను దాటిపోవద్దు" అను పాటను నేను పాడాను. నేను తలంచాను, "ప్రభువా, అది ఏమిటి?"

నేను దీనిని మీకు చెప్పుగోరుదును, ఇప్పుడు, మీరు నన్ను నమ్మి విన్నట్లైతే, అది ఏమైయున్నప్పటికీ, అది నీ హృదయములో యున్నది, నీవు దేనిని తెలుసుకొన గోరినప్పటికి, నీ వ్యాధి ఏమైయున్నప్పటికీ, ఇప్పుడే ఆయనను నమ్ముము. ఇప్పుడే ఆయన నీతో మాట్లాడును, ఆయన దానిని చేయబోవుచున్నాడు. మీతో వ్యక్తిగతముగా ఆయన మాట్లాడగోరుచున్నాడు. నా హృదయమంతటితో నేను దానిని నమ్ముదున్లు, పరిశుద్ధాత్మ మీతో మాట్లాడబోవుచున్నాడు. మీకు ఏది అవసరమైయున్నదో చెప్పగోరుచున్నాడు, ఆయన మీతో ఏమి చెపుతాడో దానిని మీరు చేయండి. మీరు కుంటి వారైనట్లైతే, "నీవు లేచి నడువుము", అని ఆయన చెప్పును. "నీవు లేచి నడువుము" నీకు కాన్సర్యున్నటైతే, "ఈరోజు నుండి దానిని మర్చిపొమ్మని", ఆయన నీతో చెపుతాడు, మీరు దానిని నమ్మండి. అది జరుగకపోయినను నమ్మండి.

నీవు అపాయములో నిలబడి యున్నట్లైతే, ఏవైపు వెళ్ళాలో తెలియుని స్థితిలోయున్నట్లైతే, నీవు సరిగ్గా ఏమి చేయవలెనో ఆయన చెపుతాడు. ఇప్పుడే ఆయన దానిని నీ హృదయములో యుంచుతాడు. ఆయనను అనుమానించవద్దు. వెళ్ళి దానిని చేయుము. ఆయన సరిగ్గా ఏమి చేయమని చెప్పాడో దానినే చేయుము. ఆయన దానిని చేస్తాడు.

దేవా ఇప్పుడు నేను ప్రార్ధన చేయున్నాను, ప్రతి స్థలములో ఈ మాటలు పడినవి, టేపు మీద మరియు ఇక్కడ యున్న వారిమీద, జగత్తు పునాదికి ముందే గొట్టె పిల్ల జీవ గ్రంధములో పేర్లు వ్రాయబడి ముందుగా నిర్ణయించబడిన ప్రతి వ్యక్తిని పరిశుద్దాత్మ ఇప్పుడు పిలుచును గాక (ప్రకటన 13:8).

ఈ దినమున మాట్లాడుచున్న దేవుని స్వరమును వారు విందురు గాక. ఆచిన్న, నిమ్మళమైన, మెల్లని స్వరము వారి హృదయములలో, "ఇదే మార్గము, దానిలో నడువుడి", అని చెప్పునుగాక. తండ్రీ, దానిని దయచేయుము. యేసు నామములో దానిని అడుగు చున్నాను.

=వటవతీవఅ౩వం:

1. ఉపేక్షించబడిన నిజమైన చూచిక. పేర 295–297.
2. స్పష్టము కాని భూర ధ్వని (61–0415%జు%) పేరా 59–67.
3. ఈస్టర్ ముద్ర, పేజీ 13.
4. పలకబడిన వాక్యమే అసలైన మూలవిత్తనము, పేజీ 6.
5. ఈ దుష్టయుగపు దేవుడు. పేర 163,
6. ప్రవచనం ద్వారా తేటపడవలసిన సంగతులు, పేర 89.
7. త్రోసి వేయబడిన రాజు, పేజి 15.
8. సాయంకాలపు వర్తమానము. పేర 214.
9. అది దానిని ఎరుగదు. పేజీ 20.
10. ఒప్పింపచేసి అప్పుడు బాధ్యత కలిగి ఉండుట. పేజి. 20.
11. ఆరోప ముద్ర. పేజీ 428.
12. గురుతు (63–1128%జు%) పేర167–168.
13. ఆదృశ్యమైన వధువు ఐక్యత, పేజీ. 56
14. సమస్తము స్వాధీనం చేసుకొనుట, పేర 34.
15. ఓద. పేర 179–182.
16. నేరారోపణ. పేజీ 59.